క్లుప్తంగా

'గురువు స్థానం గొప్పది'



ఉపాధ్యాయురాలు అంబికకు సత్కారం

అనంతగిరి: సమాజంలో గురువు స్థానం గొప్పదని సిద్దులూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలంలోని పీరంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన అంబిక పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమన్నారు. సమాజంలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. స్కూల్ హెచ్‌యం సంగమేశ్వర్, సిద్దులూర్ ప్రైమరీ హెచ్‌యం కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రుక్మిణి, ఏఎన్‌యం శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'ప్రత్యేక' విద్యార్థుల శిబిరం



విద్యార్థినితో మాట్లాడుతున్న వేణుగోపాల్, హెచ్‌ఎం గోపాల్

బొంరాస్‌పేట: పుట్టుకతో వైకల్యం కలిగి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అలీమ్‌కో క్యాంపు అవసరమని స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టేకులగడ్డ తండా ప్రాథమి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిమాంద్యం, వినికిడిలోపం, మాట్లాడలేని, చూపులేని విద్యార్థుల కోసం ప్రతి యేటా ఆగస్టు 27న జిల్లా కేంద్రంలో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అలీమ్‌కో క్యాంపు నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరం వైకల్యానికి సంబంధించిన పరికరాలు, యంత్రాలు, వాహనాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



దుద్యాల్: మాట్లాడుతున్న ఆదివాసి రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్

కుల్కచర్ల: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుల్కచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌లో వార్డెన్ సుందర్ రాజ్ ఆధ్వర్యంలో కొమురం భీం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబాటుకు గురవుతున్న తెంచులు, ఆదివాసీల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేయాలన్నారు. ఉపాధ్యాయులు రాజేందర్, గోపాల్, రాములు, రమేష్, సతీష్, రాజు, వంశీకృష్ణ, కృష్ణయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్: ఆదివాసి గిరిజన తెగలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని జాతీయ ఆదివాసి గిరిజన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వాలువాయి ఉషాకిరణ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎన్‌టీఎఫ్ మహబుబ్‌నగర్ అధ్యక్షుడు శేఖర్, నాగర్‌కరూల్ అధ్యక్షుడు శంకర్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

బొంరాస్‌పేట: సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి తినిపించారు. తిరుపతిరెడ్డికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జన్మంతా పార్టీకి, ప్రజలకు సేవచేస్తానన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ ఎంపీటీసీ లావణ్య గృహప్రవేశానికి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, రాజేశ్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, నర్సిములు నాయుడు, మల్లేశ్ పాల్గొన్నారు.

పరామర్శ..

మెట్లకుంటలో మాజీ వైస్‌ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నేత హన్మంతురెడ్డి తల్లి చనిపోవడంతో తిరుపతిరెడ్డి పరామర్శించారు.

శోభాయమానం.. నాగులపంచమి

నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నాగులపంచమి వేడుకలు శోభాయమానంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి భక్తులు పుట్టలో పాలు పోసి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



తాండూరు టౌన్: రేణుక ఎల్లమ్మకు ఐదు చీరలతో అలంకరణ



బంట్వారం: పాలు పోస్తున్న చిన్నారి



తాండూరు టౌన్ : పుట్టకు పూజ చేస్తున్న భక్తురాలు



కుల్కచర్ల: పాంబండపై నాగులకు పాలు పోస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాందాస్ నాయక్ కుటుంబీకులు, భక్తులు



దౌల్తాబాద్: నాగదేవత విగ్రహాలకు పాలు పోస్తున్న మహిళలు



దుద్యాల్: హస్నాబాద్ శివాలయం సమీపంలో నాగులకు పూజలు చేస్తున్న మహిళలు



పెద్దేముల్: పుట్టకు పూజ చేస్తున్న భక్తులు



బొంరాస్‌పేట: నాగ విగ్రహాలకు పూజలు చేస్తున్న వీరశైవ మహిళలు



దోమ: విగ్రహాలకు పూజలు చేసిన మహిళలు



తాండూరు టౌన్ : నాగదేవతకు పూజ చేస్తున్న కౌన్సిలర్ సంగీత



అనంతగిరి: నాగదేవాలయంలో లైన్లో నిల్చున్న మహిళలు

ఉపాధిహామీలో అవకతవకలపై విచారణ



విచారిస్తున్న ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఉపాధిహామీ కూలీ డబ్బుల అవక తవకలపై విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామస్తులు, యువకులు ప్రజావాణిలో కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీడీఓ విశ్వప్రసాద్ బిజ్వార్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారించారు. గ్రామంలో ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయి? ఎంత మంది పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి డబ్బుల విషయమై ప్రశ్నించినందుకు తమకు కూలీ డబ్బుల్లో కోత విధించారని ఎంపీడీఓ దృష్టికి కొందరు యువకులు తీసుకెళ్లారు. పనికి వెళ్లకున్నా తమ ఖాతాల్లో డబ్బులు వేసి ఏటీఎం ద్వారా డబ్బులు డ్రా చేశారని శ్రీనివాస్ అనే కూలీ విచారణలో పేర్కొన్నారు. ఈ విషయంలో స్పందించిన ఫీల్డ్ అసిస్టెంట్ తనపై పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నాడని అధికారుల ముందు తనగోడు వినిపించాడు. వాదనలు విన్న ఎంపీడీఓ పూర్తి నివేదికను డీఆర్‌డీఓకు అంద జేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ నరోత్తం రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్, భూపతి, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం

బిజ్వార్ గ్రామంలో ఎంపీడీఓ విశ్వప్రసాద్ శ్రమదానం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణకు వచ్చి వెళ్తున్న క్రమంలో ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన పిచ్చిమొక్కలు కనిపించాయి. వెంటనే అక్కడే ఉన్న గ్రామస్తులు, యువకులు తోటి అధికారులతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

అనంతగిరి: మధ్యాహ్నభోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, కార్మికులతో కలిసి శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేల వేతనం అమలు చేయాలన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అలీ, రాజు, మల్లేశం, సత్యమ్మ, తిరుమలమ్మ, మాధవి, వెంకటమ్మ, అంజమ్మ, మొగులమ్మ, లావణ్య, ఎల్లమ్మ, నరసమ్మ, సరిత, లక్ష్మి పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న కేవీపీఎస్ నాయకులు

యాలాల: ధరణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా నాయకుడు ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో లావుణి పట్టా, విరాసత్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, బ్యాక్‌లాగ్ మోటేషన్, పీఓపీ తదితర సమస్యలపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయమై మీ సేవ కేంద్రాల్లో చలాన్లు తీసి నెలలు గడిచినా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కొప్పుల నర్సింహులు, మెట్లి కృష్ణ, దప్పు నర్సింహులు, నర్సింహులు తదితరులు ఉన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు ఘన నివాళి



అనంతగిరి: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తాండూరు టౌన్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల తాండూరు సీపీఎం నాయకులు శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌక్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె శ్రీనివాస్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య సీఎంగా పేదల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. జిల్లా కమిటీ సభ్యులు బుగ్గప్ప, మహేశ్, మల్లేశం, ఎస్ఎఫ్ఐ నాయకులు సిరియాల, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: సీపీఎం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి మైపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీ పనుల తనిఖీ



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

కుల్కచర్ల: మండల పరిషత్‌లోని 44 గ్రామ పంచాయతీలలో శనివారం నుంచి గ్రామాల వారీగా ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తారని ఎంపీడీఓ రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందంతో కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022–24 సంవత్సరాలలో చేపట్టిన ఉపాధిహామీ పనులను పరిశీలిస్తారన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖరీం, ఏపీఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



దోమ: సభ్యత్వాలను నమోదు చేస్తున్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిరెడ్డి అనంతరెడ్డి



కుల్కచర్ల: సభ్యత్వం అందిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్

దోమ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తానని పీఆర్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిరెడ్డిఅనంతరెడ్డి అన్నారు. శుక్రవారం బొంపల్లి, బాస్‌పల్లి, కిష్టాపూర్, దోమ బాల, బాలికల పాఠశాలలను ఆయన సందర్శించి సభ్యత్వాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఎనిమిది నెలలు గడుస్తున్నా అపరిష్కృతంగా ఉన్న బదిలీల ప్రక్రియను చేపట్టడం లేదన్నారు.

కుల్కచర్ల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషిచేసేది పీఆర్టీయూ మాత్రమేనని జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ అన్నారు. సాలీడు, ఘణాపూర్, కుల్కచర్ల, ముజాహిద్‌పూర్, పుట్టపహడ్‌లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతుల అంశంలో పోరాటం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఘనత తమదేన్నారు. విద్యా.దికారి హబీబ్ అహ్మద్, కుల్కచర్ల అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని మండల అధ్యక్షుడు సతీశ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలన్నారు. శివయ్య, వెంకటేశ్వర్ రావు, విక్రమ్‌రెడ్డి, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



తాండూరు టౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న కౌన్సిలర్ సంగీతా ఠాకూర్

తాండూరు టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని 20వ వార్డు కౌన్సిలర్ సంగీతా ఠాకూర్ పేర్కొన్నారు. వార్డు పరిధిలో ప్రజలతో కలసి స్వచ్ఛదనం, పచ్చదనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.

బంట్వారం: ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ప్రత్యేకాధికారి అశోక్ పేర్కొన్నారు. ఆయన కోట్‌పల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. కోట్‌పల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజేశ్వర్, ఎంఈఓ చంద్రప్ప, ఇన్‌చార్జి ఎంపీడీఓ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ సూచించారు. పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో కౌన్సిలర్లతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు ఎదిరే కృష్ణ, రవీందర్, వెంకటయ్య, రవికుమార్, ఎర్రగడ్డపల్లి కృష్ణ, మీర్ తాహేర్ అలీ పాల్గొన్నారు.

కుల్కచర్ల: ప్రతిఒక్కరూ స్వచ్ఛతను పాటించడం బాధ్యతగా భావించాలని చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. చౌడాపూర్ గ్రామ పరిధిలో పిచ్చిమొక్కలను తొలగించి గడ్డిమందును కొట్టించారు.

బషీరాబాద్: కాశీంపూర్, బషీరాబాద్ గ్రామాల్లో ఎంపీడీఓ యాదయ్య పర్యటించారు. కాశీంపూర్‌లో ఇళ్ల మధ్య ఉన్న పెంట కుప్పలను సిబ్బందితో తొలగింపజేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో మొక్కలు నాటారు.

దుద్యాల్: మండలంలోని ఆలేడ్‌లో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ శివారులోని రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో పరిసరాలను శుభ్రం చేశారు.

అనంతగిరి: నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ఎంపీడీఓ వినయ్‌కుమార్ అన్నారు. ఎంపీఓ దయానంద్, ఏపీఓ శీను, పంచాయతీ కార్యదర్శి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.



బంట్వారం: కోట్‌పల్లిలో మొక్క నాటుతున్న అశోక్



పరిగి: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ తదితరులు



దుద్యాల్: ఆలేడ్‌లో పరిసరాలను శుభ్రం చేస్తున్న గ్రామస్థులు



అనంతగిరి: అత్వెల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ వినయ్‌కుమార్